# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం । 6 । మార్చి । 2025 । పేజీలు: 6





## అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత

# చివరి కష్టాలు

### ఎండుతున్న పంట పొలాలు.. ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్న రైతులు



**ధర్పల్లి (ప్రజాజ్యోతి) 5 మార్చి** అరుగాలం కష్టపడి భూమినే నమ్ముకున్న రైతన్నకు ఈసారీ రబీ సీజన్ కన్నీళ్ళే మిగులుస్తోంది. వరి కంకి పొట్ట దశకు వచ్చేసరికి సరిపడా నీరు లేకపోవడంతో. చేతికొచ్చిన పంట పొలాలు ఎండిపోతున్నాయి. దీంతో గత్యంతరం లేని కొందరు రైతులు తమ ఆశలు వదులుకొని ఏమి చేయలేని పరిస్థితిలో వేసిన పంటలను వదిలేస్తున్నారు. ఇది మూగజీవాలకు మేతగా పనికొస్తుంది మరికొన్ని చోట్ల చేతికొచ్చిన పంటని వదులుకోవటం ఇష్టం లేని రైతులు ట్యాంకర్లను అద్దెకు తీసుకొచ్చి తమ పంటను రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ... గత ఖరీఫ్ సీజన్లో సమృద్ధిగా పంటలు పడడంతో రబీ సీజన్ పై కూడా రైతన్నలు ఎంతో ఆశలు పెంచుకున్నారు కానీ ఖరీఫ్ సీజన్లో చివరి వరకు వర్షాలు కురవకపోవడం కారణంగా ..మిగతా 2లో



### మాడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

# త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 5.** బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ మండలంలో నిర్మించే ఇందిరమ్మ మాడల్ ఇంటి నిర్మాణాలను వెంటనే పూర్తిచేయాలని అన్నారు. పలు మండలాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, వివిధ దశల్లో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టే మేస్త్రీ లకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు ప్రతీ మండలానికి ఇద్దరు చొప్పున శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక, ఇతర ముడిసరుకు సమకూర్చాలని ..మిగతా 2లో

## కల్తీ కల్లు దుకాణాలపై

# పోలీసుల ఉక్కు పాదం

### కామారెడ్డి జిల్లా కేంద్రం సమీపంలో ఐదు కల్లు దుకాణాలలో విక్రయాలు బందు.. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు.. కామారెడ్డి ఏ ఎస్ పి, చైతన్య రెడ్డి




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 5.** కల్తీ కల్లు విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. కల్తీ కల్లు విక్రయాలు అరికట్టాల్సిన ఎక్సైజ్ అధికారులు తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తు ఉండడంతో పోలీసుల వద్దకు వచ్చిన ఫిర్యాదులతో కల్తీ కల్లు విక్రయాలు చేపడుతున్న దుకాణాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. స్థానికులు పోలీసులకు కల్తీకల్లు అమ్మకాలు చేపడుతున్న దుకాణాల వివరాలను తెలుపడంతో పోలీసులు ఐదు కల్తీ కల్లు దుకాణాలకు తాళాలు వేసి విక్రయాలు బంద్ చేయించారు. గత నెల 25న కామారెడ్డి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని కల్లు మూస్తే దారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన కామారెడ్డి అడిషనల్ పోలీస్ సూపర్డెంట్ చైతన్య రెడ్డి స్ట్రిట్ వార్నింగ్ ఇచ్చారు. కల్లు విక్రయిస్తున్న దుకాణాలలో ..మిగతా 2లో



## సమాజసేవలో రక్తదాతల సేవాసమితి రక్తదాతలు

### అత్యవసరంగా రక్తదానం చేసిన భాస్కర్
### జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 5.** నేటి సమాజంలో అందరూ బిజీగానే ఉంటారు ఎవ్వరు ఖాళీగా లేరు కానీ మనకు ఎదుటి వాళ్ళకి సహాయం చేసే అవకాశం వచ్చినప్పుడు ఎంత బిజీగా ఉన్నా మన సమయాన్ని వారి కోసం కేటాయించాలి.అప్పుడే మన జీవితానికి సార్ధకత ఉంటుంది అని గట్టిగా నమ్మే వ్యక్తులు కామారెడ్డి రక్తదాతలు. అత్యవసరంగా కామారెడ్డి లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో రక్తహీనత తో చికిత్స పొందుతున్న శృతి కీ ఏ పాజిటివ్ రక్తం అవసరం ఉండగా ఒక్క ఫోన్ కాల్ తో రక్తదానానికి ముందుకు వచ్చిన మన కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రానికి చెందిన బక్కన్నగారి భాస్కర్(18వ సారి) హుటాహుటిన వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అత్యవసరంగా రక్తదానం చేసిన రక్తదాతను కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ లు అభినందించారు.ఈ కార్యక్రమంలో బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణా

### ఐదుగురిపై కేసు నమోదు

**రాజంపేట, మార్చి 5 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని ఎల్లాపూర్ తండా నుంచి అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను తరలిస్తున్న ఘటనపై పోలీసులు దృష్టి సారించారు. అందిన సమాచారంతో బుధవారం రాజంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక టిప్పర్, ఐదు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని సంబంధిత ఐదుగురిపై కేసు నమోదు చేశారు. అనంతరం వారిని తహసిల్దార్ ఎదుట బైండోవర్‌కు హాజరు పరిచారు. ప్రముఖులు వివరించగా, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక రవాణా చేయడం చట్ట విరుద్ధమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమ రవాణా గూర్చి అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఇసుక రవాణా చేసే వారిపై చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.

# చివరి కష్టాలు

మొదటి పేజీ తరువాయి...

భూగర్భ జలాలు అంతంత మాత్రమే సమకూరాయి దీంతో రబీలో పంటలకు సరిపడా నీరు లభించడం లేదు ఖరీఫ్ సీజన్లో కురిసిన వర్షాలను రైతులు అంచనా వేయలేకపోయారు అంతేకాకుండా ఖరీఫ్ సీజన్లో సన్న వారి ధాన్యానికి ప్రభుత్వం 500 బోనస్ రైతులకు అందించింది సన్నాలు పండించిన రైతులకు ఇది ఎంతో లబ్ధి చేకూర్చింది గత ఖరీఫ్ సీజన్లో బోనస్ పై భరోసా లేని కొందరు రైతులు దొడ్డు రకం వారి ధాన్యాన్ని పండించారు కానీ తర్వాత సన్నాలకు బోనస్ లభిస్తుందని గ్రహించిన సదరు రైతులు సైతం ఈ సీజన్లో సన్నాల వైపే మొగ్గు చూపారు పంట చేతికి రావాలంటే దొడ్డు సన్నారకాంకుమధ్య కనీసం 20 రోజుల వ్యత్యాసం ఉంటుంది ఈ నేపథ్యంలో రబీ సీజన్లో రైతులంతా పెద్ద మొత్తంలో సన్నాల వైపే మొగ్గు చూపటం జరిగింది పంట చేతికి రావడం కూడా ఆలస్యం అవుతుంది దీనికి తోడు భూగర్భ జలాలు అడుగంటి పోవటం మండుటి ఎండలు వెరసి చేతికొచ్చిన వంటలు చివరి దశలో వెండి పోవటం జరుగుతుంది



ఒకటి లేదా రెండు తడులు ఇస్తే పంట చేతికి వస్తుందని భావించిన రైతులు ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్నారు ఒక దప ఎకరం పొలం తడి ఇవ్వటానికి మూడు నుండి నాలుగు వేలు ఖర్చు పెడుతున్నారు కొన్నిచోట్ల పొట్ట దశలోనే పంట పొలాలు ఎండిపోవటంతో రైతులు కన్నీరు పెడుతున్నారు ఎండిన పొలాలను గుర్తించి తమను ఆదుకోవాలని ప్రభుత్వంని కోరుతున్నారు

## కల్తీ కల్లు దుకాణాలపై
# పోలీసుల ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి...

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, కల్లులో మత్తుపదార్థాలు కల్పవద్దని హెచ్చరించారు. 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు కల్లు విక్రయించరాదని చెప్పిన వారం రోజులు గడవక ముందే దేవునిపల్లిలోని ఐదు కల్లు దుకాణాలలో చిన్నపిల్లలకు కల్లు విక్రయించడంతో దుకాణాలను తాళాలు వేసి నిబంధనలకు విరుద్ధంగా కల్తీ కల్లు విక్రయాలు చేపట్టిన దుకాణాల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి బుధవారం తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామ శివారులో కల్తీకల్లును దుకాణాలలో విక్రయిస్తున్న 5 దుకాణాలను మూసివేసి ఎక్సైజ్ శాఖ జారీ చేసిన లైసెన్స్ యజమానులపై ఎన్డిపిఎస్ యాక్ట్ 1985 కింద కేసులు నమోదు చేయడం జరిగిందని కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి తెలిపారు. కల్లు విక్రయదారులు చట్టంలోని నిబంధనలను తూచా తప్పకుండా పాటించి వ్యాపారాలు నిర్వహించుకోవాలని చట్టం పరిధి దాటి వ్యాపారం చేస్తే కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎవరి ఒత్తిడిలకు తల ఒగ్గేదిలేదని ఆమె స్పష్టం చేశారు. 18 సంవత్సరాల లోపు మైనర్లకు కల్లు విక్రయాలు చేయవద్దని చేస్తే చట్ట పరిధిలో కేసులు నమోదు చేసి శిక్షిస్తామని కల్లు ముస్తదారులతో ఇటీవలనే కామారెడ్డి ఎస్పి కార్యాలయంలో సమావేశం నిర్వహించి ప్రభుత్వ నిబంధన మేరకు కల్లు విక్రయాలు జరుపుకోవాలని అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కల్లు దుకాణాల ముందు 18 సంవత్సరాల లోపు పిల్లలకు కల్లు అమ్మబడదు. ఇదే క్రమంలో కల్లు దుకాణాల్లో మద్యం సేవించడం నేరం అని తెలియజేస్తూ బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించినప్పటికీ రెండు కల్లు దుకాణాల ముందు మాత్రమే బ్యానర్ ఏర్పాటు చేసుకున్నారని మిగతా ముగ్గురు చేసుకోలేదని ఆమె స్పష్టం చేశారు.కల్లు విక్రయదారులు స్వచ్ఛమైన కల్లును ప్రజలకు ప్రభుత్వ నిబంధనల మేరకు వారికి ప్రభుత్వం కేటాయించిన సమయాలలో కల్లు విక్రయించుకోవచ్చన్నారు. చిన్నపిల్లలు కల్తీ కల్లుకు అలవాటు పడితే వారి భవిష్యత్తు దానికి బానిసై వారి కుటుంబాలు జీవితాలు అనారోగ్యాల పాలై వారి ఆర్థిక స్థితిగతులు దిగజారిపోయే ప్రమాదం ఉందన్నరు.బడికి వెళ్లాల్సిన వయసులో ఉన్న పిల్లలు ఒకసారి కల్తీకల్లుకు అలవాటు పడితే దానిని మరిచిపోవడం కష్టసాధ్యమని అందువల్లనే 18 సంవత్సరాల లోపు పిల్లలకు కల్లు విక్రయించ వద్దని హెచ్చరించడం జరిగిందన్నారు. కల్తీ కల్లు తాగడం అలవాటు పడితే నాడీ వ్యవస్థ కండరాల వ్యవస్థ మతిస్థిమితం వచ్చే ప్రమాదం ఉందని కల్తీకల్లు సేవించని ఎడల మతిస్థిమితం తప్పి పిచ్చిపిచ్చిగా తయారయ్యే ఆందోళనకరమైన పరిస్థితులు ఉన్నందున కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల్లో ఎవరు చనిపోకూడదన్న ఉద్దేశంతో సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలలో రోడ్డు నాణ్యత ప్రమాణాలను పరిశీలించాలని సూచించడంతో ఇంజనీర్లు రోడ్డు శాస్త్రీయంగా సాంకేతికంగా లోపాలు ఉంటే సరిచేయాలని తెలియజేయడంతో ఇంజనీర్లు రోడ్డు సరిగ్గా లేక ప్రమాదాలు జరిగే ప్రాంతంలో రోడ్లను వాహనాలకు అనుగుణంగా మార్చడంతో సాధ్యమైనంత వరకు రోడ్డు ప్రమాదాలను నివారించడం జరిగిందని ఏఎస్పీ తెలియజేశారు. గంజాయి, అల్ఫాజోమ్ డైజోఫామ్ విక్రయాలు జరిపితే కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు.

## మాడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు
# త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. ఇటుక తయారీ కోసం స్వయం సహాయక సంఘాలు గుర్తించి యూనిట్లు మంజూరు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు నిరుపేదలకు ప్రాధాన్యత కల్పించాలని, ఇళ్ల నిర్మాణాలకు సిద్ధంగా ఉన్న వారు ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతించాలని తెలిపారు. కొత్త మండలాల్లో మాడల్ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, గృహనిర్మాణ శాఖ ఈఈ విజయపాల్ రెడ్డి, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయంపాలన దినోత్సవం





ఎల్లారెడ్డి మార్చి 5 (ప్రజా జ్యోతి) స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా పాత్ర వహించి మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది. బుధవారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత బాలుర పాఠశాలలో స్వయం స్వపరి పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు మాట్లాడుతు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాటలు బోధించడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయులుగా మణికంఠ, పీడీగా అజ్మీరా అరవింద్, రాఘవేంద్ర, అటెండర్ గా మదన్, గుమ్మ సుశాంత్ మిగతా విద్యార్థులు సబ్జెక్టుల వారీగా వారి వారి పాత్ర నిర్వహించారు. దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపారు. విద్యార్థులు అందరూ వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ముఖ్యంగా పదవ తరగతి చదివే విద్యార్థులకు వారి పై చదువులకు తొలిమెట్టుగా భావించి కష్టపడి చదివి పాఠశాలకు మరియు వారి తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చే విధంగా అందరు ఉత్తీర్ణులు కావాలని పాఠశాల పేరు చిరస్థాయిగా నిలపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు చిరంజీవిలు, నాగరాజు,వనజ, రమేష్ కుమార్, రవీందర్ శ్రీనివాస్, కృష్ణమూర్తి, శ్రీధర్ జోషి, భాస్కర్, సప్న ప్రియ, వనజ, సిఆర్పి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (దోమకొండ) మార్చి 5. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని యాదవ సంఘం ఆహ్వానం మేరకు కామారెడ్డి స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి బుధవారం స్థానిక మల్లికార్జున ఆలయం ప్రాంగణంలో నిర్మించిన కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాదవ సంఘం సభ్యులు ఆయనకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పాలకవర్గంతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (మాచారెడ్డి) మార్చి 5. మాచారెడ్డి ప్రాంతంలో కొత్తపల్లి బస్టాండ్ వద్ద మాలోత్ రాజు (తండ్రి) పేరు: మోతిరామ్ గ్రామం భవానిపేట తండా అను వ్యక్తి తన టీవీఎస్ ఎక్సెల్ బైక్ పై సుమారు 250 కిలోల పిడిఎస్ బియ్యాన్ని మాచారెడ్డి మండల ప్రాంతంలో తక్కువ రేట్ లో కొనుక్కొని ఆట్టి బియ్యాన్ని అవసరం ఉన్నవారికి అధిక ధరలకు అమ్మడానికి వెళ్ళు క్రమంలో తనని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి తనపై కేసు నమోదు చేసినారని ఎస్ఐ అనిల్ కుమార్ మాచారెడ్డి తెలిపినారు. ఎవరైనా ప్రభుత్వం సరఫరా చేసే పిడిఎస్ బియ్యాన్ని అమ్మడం గాని కొనడం గాని చేసిన ఎడల చట్టరీత్యా చర్యలు తీసుకొనబడును అని తెలిపినారు.

# మానవతకు మారుపేరు మారూ మాస్టర్

### గుమ్మడి లక్ష్మీనారాయణ, సామాజిక రచయిత





రామారెడ్డి మార్చ్ 5 (ప్రజా జ్యోతి) తాను వెలుగుతూ చుట్టూరా కమ్మిన చీకట్లను తరిమేయుడమే దీపం సుగుణం. అలాంటి ఉపాధ్యాయ కోవకు చెందిన మారూ మాస్టారు గొప్ప గొప్ప పదవులు, అధికారాలేవి ఆశించకుండా అజ్ఞానపు చీకట్లను తొలగించిన తొలి విజ్ఞాన జ్యోతి. ఆదివాసీలను, ఇతరులను అభివృద్ధి పథంలో నడిపించడానికి వారిలో చైతన్యం కలిగించాలనే తపనతో తాను మానవత విలువలు వంట పట్టించుకున్న అరుదైన వ్యక్తి సిడాం మారూ. స్వాతంత్ర్యానంతరం 1962లో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన తొలి ఆదివాసీ ఉపాధ్యాయుడు ఆయనే. రాజ్ గోండ్ తెగకు చెందిన సిడాం మారూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తిర్యాని మండలంలోని గడల్ పల్లి ఏజెన్సీ గూడేనికి చెందిన సిడాం చైతూ, కాసుబాయి దంపతులకు 1925, ఫిబ్రవరిలో జన్మించాడు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని తమ జాతిలో వెనుకబాటుతనాన్ని పోగొట్టాలంటే కనీస అక్షర జ్ఞానం నింపాలనే ఆశయంతో ఉపాధ్యాయ వృత్తిపై మక్కువ చూపాడు. అప్పటి నైజాం ప్రభుత్వంలో గిరిజన జాతులపై పరిశోధన చేస్తున్న ఆంత్రోపాలజిస్టు ప్రో. హైమండార్ఫ్ అంటే మారూ మాస్టారు కు అమితమైన భక్తిభావం. ఆ సాన్నిహిత్యంతో హైమండార్ఫ్ సలహా మేరకే మారూ "మాస్టారు" వృత్తిని స్వీకరించారు. అభివృద్ధి మాట అటుంచితే, బాహ్య ప్రపంచమే తెలియని అదిమ తెగలైన రాజ్ గోం లా పర్దాన్, నాయకపోడు, తోటికోయ (స్వజాతి) గిరిజనులను చేరదీస్తూ తమ మాతృభాష ద్వారా భోధించేవారు. 1938-40ల మధ్య కుమరంభీం అతని అనుచరులు, నిజాం పోలీసులను సమర్థంగా ఎదుర్కొంటూ, వీరోచిత పోరాటం చేస్తున్న కాలంలో స్వజాతీయులెవరో, దాయాదులెవరో తెలియని సంకట స్థితి. 1940 లో జరిగిన జోడెన్ ఘాట్ పోరాటంలో క్షతగాత్రులైన తమ వారిని దాచిపెట్టి, అవసరమైన సపర్యలు చేసిన మానవీయుడు, దయామయుడు మారూ. 1983, ఫిబ్రవరి 28న ఉపాధ్యాయ వృత్తి నుండి పదవీ విరమణ పొందిన మారూ మాస్టర్ వెనువెంటనే ఉట్నూరులోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) తరపున నెలకు రూ. 400/- కనిన వేతనంపై ఆదివాసీ అభివృద్ధి నిర్వాహకుడిగా నియమితులయ్యారు. ఐటిడిఎ ప్రవేశ పెట్టిన పలు పథకాలను, ప్రోత్సాహకాలను ఉపయోగించుకుని గిరిజనులందరూ అభివృద్ధి చెందాలని చైతన్యం కలిగించిన ఘనత ఆయనకే దక్కుతుంది. గిరిజనులకు అండగా నిలబడి గిరిజనాభివృద్ధిలో ఆదివాసులను భాగస్వాములుగా చేస్తున్న హైమండార్ఫ్ స్థాపించిన రాయ్ సెంటర్లను పునఃప్రారంభించడానికి తగు కృషి చేశారు. తన జీవితాంతం గిరిజనాభివృద్ధికి పాటుపడిన మారూ మాస్టర్ అకాలంగా 2000, మార్చి 6న ప్రకృతి ఒడిలోకి చేరినప్పటికీ.. అదివాసీల మదిలో మారూ జ్ఞాపకం మరువలేనిది. తండ్రి బాటలోనే తనయుడు సిడాం అర్జు ప్రస్తుతం రచయితగానే గాక గిరిజన సంక్షేమానికి తనవంతుగా కృషి చేస్తుండటం ఆదివాసీ సమాజానికి గర్వ కారణం.



## బాధిత కుటుంబానికి పరామర్శ

### మాజీ జడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి

**రామారెడ్డి మార్చ్ 05( ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా ఫ్లోర్ లీడర్ మాజీ జడ్పిటిసినా రెడ్డి మోహన్ రెడ్డి రామారెడ్డి మండలం ఈసన్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ మాజీ ఉపాధ్యక్షులు సిద్ధం భైరయ్య అనారోగ్యంతో హాస్పిటల్ లో చనిపోవడం జరిగింది. కావున వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి,పేద కుటుంబాలకు ఇలాంటి సేవలు చేస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దోమకొండ రాజు, కొక్కొండ రాజలింగం, ఎర్ర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**నాగిరెడ్డిపేట్,మార్చి05(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలం లోని మాల్తుమ్మెద గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు.డిఈఓ గా సత్యనారాయణ గౌడ్,ఎంఈఓగా సాయికృష్ణ ప్రధానోపాధ్యాయులుగా ప్రవీణ్, మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఆకాంక్ష, యశస్వి, అమృన్,సుమయ, అయాన్, భగత్తేజ, భరత్, మహేశ్వరి వరలక్ష్మి,శరణ్య వ్యవరిహరించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు తోటి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించారు.ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని,తోటి విద్యార్థులకు తరగతులలో ఉపాధ్యాయులుగా పాఠాలు చెప్పటం మరిచిపోలేనిదిగా ఉంటుందని ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాజు,ఉపాధ్యాయులు పరమేశ్వర్,దిగంబర్, మొయినొద్దీన్,జ్వాల మాధవి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కొరకు కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించండి





**రామారెడ్డి మార్చ్ 5 (ప్రజా జ్యోతి)** గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎఐసిసి జనరల్ సెక్రెటరీ మీనాక్షి నటాజన్ ని మర్యాదపూర్వ కలవడం జరిగింది. గత నలభై సంవత్సరాల నుండి పార్టీకి సేవ చేస్తున్నామని విజ్ఞప్తి పత్రం ఇవ్వడం జరిగింది.

సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా న్యాయం చేస్తానని నటరాజన్ అన్నరని గీరెడ్డి మహేందర్ రెడ్డి కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోసానిపేట గ్రామ మాజీ సర్పంచ్ నటరాజ్‌ను కలవడం జరిగింది.

# పదవ తరగతి విద్యార్థులకు వీడుకోలు

**రామారెడ్డి మార్చ్ 05 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం గిద్ద గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పార్టీ ఈ సంధర్భ%శీ%గా విద్యార్థులకు పరీక్షలలో ఎటువంటి భయం లేకుండా పరీక్షలు రాయలని సలహాలు, సూచనలు చెప్పడం జరిగింది. అలాగే గ్లోబల్ యూత్ అద్వర్యంలో పరీక్ష సమాగ్రిని సిఆర్పి మహమూద్ స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కన్నయ్య మరియు ఉపాద్యాయ బృందం, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఆనంద్, మహమూద్ పాల్గొన్నారు.



# జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఎగ్జామ్ ప్యాడ్స్ వితరణ





**రామారెడ్డి మార్చ్ 05 (ప్రజా జ్యోతి)** భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేసిన సదాశివనగర్ పి ఆర్ టి యు అసోసియేట్ ప్రెసిడెంట్ హనుమంతుల బాలకిషన్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హనుమంతోల బాల్ కిషన్ టిచర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు విద్యార్థులు బాగా చదివి ఎగ్జామ్స్ మంచిగా రాసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వారి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి పట్టణంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు కవతు

**ఎల్లారెడ్డి మార్చి -5(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం ఎల్లారెడ్డి పట్టణంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాల కవాతు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో 40 మంది ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసులకు కలిసి ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్, పెద్ద మసీద్,గాంధీ చౌక్, బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ఈ ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా సీఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దనే ఉద్దేశంతో పోలీసులు అండగా ఉంటారని సమాచారం ఇవ్వడం కోసం కవాతు నిర్వహించినట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని చెప్పారు. ప్రజలకు తామున్నామని భరోసా కల్పించడం కోసం ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది టీఎస్ తాభేల్ తదితరులు పాల్గొన్నారు.



### పదవిలో ఉన్న లేకపోయినా..

# ఆపదలో ఉంటే ఆదుకుంటా

### మాజీ జడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్!.. నాలో ఊపిరి ఉన్నంతవరకు మీతోనే ఉంటా!





**(ప్రజా జ్యోతి) ఆర్ సి, మార్చ్ 5 బీర్కూర్.** కామారెడ్డి జిల్లా, బీర్కూరు మండల కేంద్రంలో విద్యుత్ ఘతాముతో మూడు పెంకుటిల్లు దగ్ధమైన ఘటనలో మూడు కుటుంబాలు రోడ్డున పడడంతో విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ , బీర్కూర్ గ్రామానికి చేరుకొని వారికి ఓదార్చారు . ఆయన ఆ మూడు కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 కిలోల బియ్యం, 5000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా మైనారిటీ సోదరుడు, చందా ట్రాక్టర్ డ్రైవర్ అతను కొద్ది రోజులుగా పెరాల్సిస్ తో బాధపడుతూన్నాడు అని తెలుసుకొని అతనికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం ఉండేటట్లు చూస్తానాని హామీ ఇచ్చారు. నేను పదవిలో ఉన్న లేకపోయినా , నా ఊపిరి ఉన్నంతవరకు కార్యకర్తలతో ఉంటానాని భరోసా ఇచ్చా రు.నేను మీ వాడిని, మీతో ఉంటానని, మీకు ఏదైనా అవసరం వస్తే నిర్మోమాహటంగా తనకు సంప్రదించవచ్చని తెలిపారు. గతంలో 10 సంవత్సరాలుగా శాసనసభ్యుల చొరవతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ద్రోణవల్లి సతీష్, కొన్ని అన్వర్యా కారణాల వలన పార్టీలకు దూరంగా ఉంటూ స్వచ్ఛందంగా కార్యకర్తలకు ప్రజలకు తన వంతు సహకారం ఎప్పటికప్పుడు అందిస్తూ ఉంటానని ,ఎవరు కూడ ఆధైర్య పడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, పోగు పాండు,ఓంకార్ ,సాయిలు, పోతుల వెంకటేశం, పడితే నారాయణ, గుళ్ళు, సలీం, రమేష్, ,పోశెట్టి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అనదికార ప్లాట్లు, లే అవుట్లు క్రమబద్ధీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 5.** మంగళవారం సాయంత్రం అడ్లూరు గ్రామ శివారులోని మున్సిపల్ వార్డు నెంబర్ 19 లోని సర్వే నెంబర్ 525 లో గల ప్లాట్లను మున్సిపల్, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూముల క్రమబద్ధీకరణ పథకం క్రింద దరఖాస్తు చేసుకున్న వారు 25 శాతం రాయితీతో డబ్బులు చెల్లిస్తే సదరు ప్లాట్లను పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో దరఖాస్తు చేసుకున్న అర్జి దారులు రాయితీ రుసుమును చెల్లించి క్రమబద్దీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్, రెవిన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా అధికారి ఆదేశాలను లెక్కచేయని

# గాంధారి ఎంపీఓ, కార్యదర్శి?

**అక్రమమని తెలిసినా హద్దురాలను తొలగించడంలో జాప్యం ఎందుకు ?**

**ముడుపులు ముట్టాయని ఆరోపిస్తున్న స్థానికులు ?**

**జిల్లా అడిషనల్ కలెక్టర్ ( లోకల్ బాడీస్ ) ఆదేశాలు జారీచేసిన అమలు చేయని మండల, గ్రామ అధికారులు**

**అక్రమంగా నిర్మిస్తున్న ఆ భవనం పై చర్యలు ఏవి ?**

**ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారి పై అవాజ్యమైన ప్రేమ ఎందుకు ?**





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 5.** కామారెడ్డి జిల్లాలోని గాంధారి మండల కేంద్రంలో అక్రమంగా పాతిన హద్దురాలను తొలగించాలని, అక్రమ బిల్డింగ్ నిర్మాణాన్ని ఆపాలని జిల్లా స్థాయి అధికారులు ఆదేశాలు జారీ చేసిన గాంధారి మండల ఎంపీ ఓ గాంధారి గ్రామ కార్యదర్శి ఉన్నతాధికారుల ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇతరులకు చెందిన స్థలంలో వెంచర్ చేయడమే కాకుండా హద్దురాల్లోను పాతడంపై జిల్లా పంచాయతీ అధికారికి, జిల్లా అడిషనల్ కలెక్టర్ ( లోకల్ బాడీ )లకు ఆర్టిఐ ద్వారా తెలుసుకున్న సమాచారాన్ని ఈ అధికారులకు ఫిర్యాదు రూపంలో అందించగా స్పందించిన జిల్లా స్థాయి అధికారులు వెంటనే హద్దురాళ్ళను తొలగించాలని అక్రమ భవన నిర్మాణాన్ని ఆపివేయాలని మండల, గ్రామ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన వారు మాత్రం దాన్ని అమలు చేయడంలో జాప్యం వహిస్తున్నారు. సమాజంపై అవగాహన ఉన్న ఒక వ్యక్తి ప్రజలు అక్కడ వెలసిన వెంచర్లో ప్లాట్లు కొని ఆ తర్వాత భవనాల నిర్మించుకున్న అనంతరం వచ్చే ఇబ్బందులను ఇప్పుడే గుర్తించి సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారాన్ని సేకరించి ఆ వెంచర్ను ఆ వెంచర్లో వేసిన హద్దురాళ్ళను తొలగించాలని కోరుతూ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అప్రమత్తమైన జిల్లా అధికారులు గత పది రోజుల క్రితమే గాంధారి ఎంపిఓకు, గాంధారి గ్రామ కార్యదర్శికి నోటీసుల రూపంలో ఆదేశాలు జారీ చేశారు అక్కడ వేసిన హద్దురాళ్ళను తొలగించి, అవి వెంచర్లో క్రయవిక్రయాలు జరగకుండా బోర్డులను ఏర్పాటు చేయాలని, అట్లాగే అక్రమ భవనంపై చర్యలు తీసుకోవాలని ఖచ్చితమైన ఆదేశాలను జారీ చేశారు.

**ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారిపై అధికారులకు ఆ ప్రేమ ఎందుకు ?**

జిల్లాస్థాయి అధికారులు సైతం అక్రమ వెంచరు నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసిన మండల, గ్రామస్థాయి అధికారులు మాత్రం ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారిపై ప్రేమ చూపడంపై గాంధారి మండల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆ వెంచర్లో అధికారులకు వాటా ఉందా అనే అనుమానాలను సైతం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ రియల్ ఎస్టేట్స్ వ్యాపారి వేసిన వెంచర్ల సైతం ప్రభుత్వ భూమి ఉందనీ ఆరోపణలు వివాదాస్పదంగా ఉన్న ఈ వెంచర్ ఏర్పాటుచేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గతంలో ఏర్పాటు చేసిన వెంచర్లలో ప్రభుత్వ భూములు ఉన్నట్లు మండల ప్రజలు పేర్కొంటున్నారు. అధికారులకు తెలిసిన ఆ వెంచర్లపై సర్వే కాని అటువైపు చూసిన పాపన అధికారులు పోవడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇతను ఏర్పాటు చేసిన వెంచర్ పక్కన ప్రభుత్వ భూమిలో ఓ కమ్యూనిటీకి చెందిన వ్యక్తులు అక్కడ దేవాలయాన్ని నిర్మించుకోవాలని ప్రయత్నాలు చేస్తుండగా వారికి తమ వెంచర్ల నుండి ఆ ప్రభుత్వ భూమిలోకి వెళ్ళా నివ్వనని బెదిరించి ఆ భూమిని సైతం తన వెంచర్లో కలుపుకున్నాడని మండల ప్రజల నుండి ఆరోపణల సైతం ఉన్నాయి. వీటి అన్నిటిపై విచారణ చేపట్టవలసిన అధికారుల సైతం అతని డబ్బుకు అమ్ముడు-పోయి ఇలాంటి విచారణ చేపట్టడం లేదని మండల ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా మండల డివిజన్ జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఆ వ్యక్తి వేసిన వెంచర్లపై విచారణ పూర్తిస్థాయిలో నిర్వహించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఆ వెంచర్లలో ప్లాట్లను కొనుగోలు చేసిన వ్యక్తులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వాన్నిదే అని ఈ సందర్భంగా పలువురు పేర్కొంటున్నారు. ఆ వెంచర్లలో ఇప్పటివరకు కనీస మౌలిక వసతులు కల్పించలేదు అని, ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారిచే వెంచర్ కు ఉండవలసిన సౌకర్యాలు అన్ని ఉన్న తర్వాతనే అతనికి ఫైనల్ లేఅవుట్ అప్రూవల్ ఇయాలని పలువురు పేర్కొంటున్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా, మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వకుండా నిర్వహించాలి





## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 5.** బుధవారం నుండి ప్రారంభమయిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 38 సెంటర్ లలో మొదటి రోజు మొదటి సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా జరిగాయి. బుధవారం జరిగిన పరీక్షలో 9230 మంది విద్యార్థులకు గాను 8863 మంది విద్యార్థులు హాజరయ్యారని, 347 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఇందులో జనరల్ గ్రూప్ లో 7786 మందికి గాను 7555 మంది హాజరుంకాగా, 231 మంది గైర్ హాజరు అయ్యారని తెలిపారు. వొకేషనల్ గ్రూప్ లో 1444 మంది విద్యార్థులకు గాను 1308 మంది హాజరు కాగా, 116 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలకు పంపించే సమయంలో ప్రతీ విద్యార్థిని తప్పనిసరిగా పరిశీలించి పంపించాలని తెలిపారు. గడియారాలు, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ కూడా అనుమతించ కూడదని తెలిపారు. అనధికార వ్యక్తులను లోనికి పంపించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి షేక్ సలాం, తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి మహిళా మృతి

**రామారెడ్డి మార్చ్ 5 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో బైక్ పై స్వగ్రామానికి వస్తుండగా బైక్ పై ఉన్న తల్లి కొడుకులు అద్భుతప్పి రామారెడ్డి గ్రామంలో మంగళవారం రాత్రి సుమారు 9:30 కు ఘటన చోటు చేసుకుంది. ఫిర్యాది చౌక్ అరవింద్ అతని స్నేహితులు భానురి నర్సారెడ్డి, ప్రనయు కలిసి భోజనము తర్వాత రామారెడ్డి , కామారెడ్డి రోడ్ లో వాకింగ్ చేస్తుండగా అదుపుతప్పి టూ వీలర్ వారిని వెనుక నుండి ఢీ కొట్టినది దానివల్ల వారికి గాయాలు జరిగాయి. ఆ బండి మీద వెనుక ప్రయాణిస్తున్నటువంటి ఆడమనిషి రోడ్డుపై బలంగా పడడం వల్ల తలకు గాయమై అక్కడికక్కడే మరణించిందినట్టు, మృతురాలు ఓగ్గు మానేయవ్వ భర్త కీర్తిశేషులు చిన్న సాయిలు, బైక్ నడిపిస్తున్న ది మృతురాలి కుమారుడు సాగర్, ఇట్టి విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నారు.



# మొదటిరోజు ప్రశాంతంగా కొనసాగిన ఇంటర్మీడియట్ పరీక్ష





**ఎల్లారెడ్డి మార్చి -5(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. దీంతో ఎల్లారెడ్డి మండలంలోని రెండు పరీక్ష కేంద్రాలలో ప్రశాంతంగా నిర్వహించారు. మొదటి రోజు ప్రథమ భాషకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 258 మంది విద్యార్థులకు గాను 9 మంది గైరాజరయ్యారు. మాడల్ జూనియర్ కళాశాలలో మొత్తం 213 మందికిగాను 5 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు పరీక్ష కేంద్రాల సిఎస్ లు, నిజాం, గాంధీ, డీవో లు సతీష్, చంద్ర రుక్మిణి అన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టడంతో ఎక్కడా ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోలేదు.



# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

## 15 మంది విద్యార్థుల గైర్హాజర్

**నాగిరెడ్డి పేట్,మార్చి5(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన చేసిన పరీక్షా కేంద్రంలో బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి.మొదటి సంవత్సరం విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. తొలిరోజు విద్యార్థులకు ద్వితీయ భాష పేపర్-1 జరిగింది. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని రకాల చర్యలు చేపట్టారు.విద్యార్థుల హాల్ టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అధికారులు వారిని పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు.తొలిరోజు పరీక్షలో 217 విద్యార్థులకుగాను ,202 మంది విద్యార్థులు హాజరయ్యారు.15 మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు సీఎస్ విష్ణు తెలిపారు.

